దానాల్లో అన్నదానం గొప్పది

● ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి: దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పదని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఆయన సోమవారం మండలంలోని శింగరకొండలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో 13వ వార్షిక అన్నదాన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనంతో తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ మాల ధరించిన స్వాములకు ప్రతి ఏటా క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తిని అభినందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, నాయకుడు ఎస్ రమేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశే పద్మేశ్, కొల్లా భువనేశ్వరి, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మేదరమెట్ల అయ్యప్పస్వామి దేవస్థానంలో అన్నదానంలో పాల్గొన్న స్వాములు

మేదరమెట్లలో..

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామంలో గల గణపతి మురగన్ అయప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయప్ప స్వాములకు 41 రోజుల పాటు ఉచిత అన్న దాన కార్యక్రమం సోమవారం ప్రారంభమైయ్యింది. మొదటి రోజు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కోయి అంకారావు, పుల్లమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమం దాతలుగా వ్యవహరించారు. మొదటి రోజు 445 మంది స్వాములు అన్నదానంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జగనన్నకు కృతజ్ఞత సభ పోస్టర్ ఆవిష్కరణ

అద్దంకి రూరల్: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య 'జగనన్నకు కృతజ్ఞత సభ పోస్టర్' ఆవిష్కరించారు. బేడ (బుడగ), జంగం కులాన్ని తిరిగి ఎస్సీ జాబితా చేర్చి కేంద్రానికి పంపినందుకు నవంబర్ 2న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర బేడ (బుడగ), జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జగనన్నకు కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు విబూది హనుమంతరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు జీ. బ్రహ్మం, గుంజి కోటేశ్వరరావు, చిత్తారి పెద్దన్న, మోతే ఆంజనేయులు, చిత్తారి అంకబాబు, అలం అంజయ్య, అలం వెంకన్న, బీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు అనంతవరంలో గడప గడపకు..

యద్దనపూడి: మండలంలోని అనంతవరం గ్రామ సచివాలయ పరిధిలో నేడు గడప గడపకు మన ప్రభుత్వం జరగనుందని వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొంటారని తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు మిక్కిలిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి సాధన పరీక్షకు అన్ని ఏర్పాట్లు

చినగంజాం: రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఎంఈవో- 2 ఎన్ కోటేశ్వరరావు సూచించారు. మండలంలోని మున్నం వారిపాలెం ప్రాథమిక పాఠశాల రాష్ట్ర స్థాయి ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వాహణకు ఎంపిక కావడంతో ఆయన పాఠశాలను సోమవారం సందర్శించారు. పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులు పరీక్షకు అర్హులు అన్నారు. నవంబరు 3న వారికి పరీక్ష నిర్వాహించాల్సి ఉండటంతో ఆయన అందుకు అవసరమైన పరీక్ష గదులను పరిశీలించారు. పరీక్ష గదికి అవసరమైన గాలి, వెలుతురు, విద్యార్థులు కూర్చునేందుకు అవసరమైన సౌకర్యాలు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు అవకాశాలను ఆయన పరిశీలించారు. రాష్ట్రస్థాయిలో జరిగే అయినందున అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ సురేంద్ర, ఉపాధ్యాయులు ఎస్ చంద్రశేఖర్, పీ హిమవంతేశ్వరి, ఎస్ నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయిలకు నిధులు మంజూరు

బల్లికురవ: ప్రభుత్వం గ్రామాల వారీగా ఇంటింటికి కుళాయిలతో సురక్షిత మంచినీరు అందించేందుకు జల్‌జీవన్ మిషన్‌లో రూ.16 కోట్లు మంజూరు చేసిందని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ఖాశిం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 పంచాయతీలు 13 శివారు గ్రామాలకు రక్షిత పథకాల నుంచి పైపులైన్ల ద్వారా ఇంటింటికి కుళాయిలు అమర్చేందుకు ఈ నిధులకు సంబంధించి త్వరలో టెండర్లతో పనులు చేయిస్తామని ఏఈ వివరించారు.

నవంబర్ 4న జగనన్నకు చెబుదాం

జే పంగులూరు: జే పంగులూరులోని టీటీడీ కళ్యాణ మండపంలో వచ్చే నెల 4న నిర్వహించనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. ఆయన సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీల రూపంలో కలెక్టర్‌కు అందజేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, అసిస్టెంట్ ఇంజినీర్ రామ్‌కుమార్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవంబర్ 4న గ్రామదర్శిని

మేదరమెట్ల: ఈనెల 4వ తేదీన గ్రామాల్లో నిర్వహించే గ్రామదర్శిని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొరిశపాడులో అధికారులు,గ్రామ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చేయాల్సిన విధివిధానాలపై చర్చించారు.

షాపుల వేలంపాట నిలిపివేత

అద్దంకి రూరల్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన షాపుల నిర్వహణకు సోమవారం వేలం నిర్వహించగా పాటకు ఎవరూ రాకపోవటంతో పాటను నిలిపివేసినట్లు దేవస్థాన సహాయకార్యదర్శి సుభద్ర తెలిపారు. పాత కలప, పాత ఇనుముకు వేలం పాట నిర్వహించగా అద్దంకికి చెందిన షాజహాన్ కేజి రూ. 42 వేలంలో దక్కించుకున్నారు.

రామనాథంబాబు కుటుంబ సభ్యులకు పరామర్శ

పర్చూరు (చినగంజాం): ప్రకాశం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు మాతృమూర్తి రావి సీతారావమ్మ దశదిన ఖర్మకు సోమవారం పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. రామనాథంబాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశదినఖర్మకు హాజరైన ప్రముఖుల్లో ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, మల్లికార్జున్, మాజీ ఎంపీ జేడీ శీలం, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ, ప్రకాశం జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు లింగిశెట్టి రామాంజనేయులు, మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చంగలయ్య, కోట హరిబాబు, పల్లెపోగు రాంబాబు, జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గఢం మస్తాన్‌వలి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పొదిలి రాఘవ, పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు హాజరయ్యారు.



సీతారావమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ మోపిదేవి, తదితరులు

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

చీరాల: పట్టణంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సోమవారం మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన జీరో అవర్‌లో పలువురు తమ ప్రాంత సమస్యలను కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కౌన్సిలర్ తోకల అనిల్‌కుమార్ గతంలో నిర్ణయం తీసుకున్న పెయిడ్ పార్కింగ్ విషయాన్ని గుర్తు చేశారు. కౌన్సిలర్ మించాల సాంబశివరావు మాట్లాడుతూ తనకు, అక్కడ ఉన్న వ్యాపార సంస్థకు ఎటువంటి సంబంధం లేదన్నారు. అనంతరం అజెండాలోని 70 అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. అలానే మున్సిపాలిటీలో నూతనంగా నియమితులైన శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండయ్య, టీపీవో బాబూరావులను కౌన్సిల్‌కు పరిచయం చేశారు. సమావేశంలో కమిషనర్ కె. రామచంద్రారెడ్డి, డీఈ యేసయ్య, ఏఈలు కట్టా రవికుమార్, శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం

జే.పంగులూరు: సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని జనకవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమ్మ ఆంజనేయులు, ఎంపీటీసీ గుర్రం కళ్యాణి, దేవేంద్ర, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయని వెంకట సుబ్బారావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సూచనలు పాటిస్తే రైతులకు మేలు

చీరాల టౌన్: వరి సాగు చేసే రైతులు విధిగా వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కె.రమణారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని గవినివారిపాలెం పరిధిలోని పేర్లీ డ్రైన్‌పై నిర్మించిన ఎత్తిపోతల పథకం పరిధిలోని పుల్లాయిపాలెం, లింగాపురం గ్రామాల్లో సాగు చేస్తున్న 800 ఎకరాల వరిపంట పొలాలను వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

చీరాల రూరల్: చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో విద్యార్థినికి ఆర్థిక సాయం అందించారు. ప్రేమ నర్సింగ్ హోమ్ అధినేత, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ విస్తర్ల బాబురావు కొత్తపేటకు చెందిన ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సంయుక్త అనే విద్యార్థిని చదువు నిమిత్తం రూ. 10 వేల ఆర్థిక సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కరణం వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని సాయం అందించినట్లు చెప్పారు.

- మృతి చెందిన ప్రాథమిక వైద్యుల సంక్షేమ సంఘ సభ్యుడు సలగల ఎలీషా కుటుంబ సభ్యులకు ఆ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు రూ. 15 వేలు ఆర్థిక సాయం అందించారు.



నగదు అందజేస్తున్న విస్తర్లబాబు